# ఈ కథనేం చేద్దాం?

మోహిని కంటిపూడి



**కవిత:** ఈ కథనేం చేద్దాం?

**రచన:** మోహిని కంటిపూడి

ప్రచురణ: కినిగె పత్రిక http://patrika.kinige.com

కాలం: జులై 2014

శాశ్వత లింకు : http://patrika.kinige.com/?p=3002

©Author.

**What can you do with this document?**

Read it!
Store this PDF on your device.
Share the link with your friends
Share this PDF with your friends via personal communication (e.g. email)
Take printouts for personal use

**What is not allowed by Owner of this document?**
Editing the document. No page to be removed or added.
Distributing to public (instead kindly share the link to Kinige given above)

# ఈ కథనేం చేద్దాం?

ఆమె పూవులు కోస్తూ వుంటుంది ఏ దేవుడి కోసమో
ఆతను చిత్రం గీస్తూ వుంటాడు ఏ దేవత రూపమో
అనునిత్యం ఆ ఆహ్లాదమైన ఉద్యానవనంలో
మౌనంగా సూర్యాస్తమయాన్ని పంచుకుంటారు

మిగిలిపోయిన పనుల్ని పట్టికలోనుంచి కొట్టేసి
విప్పలేని చిక్కుముడుల్ని మధ్యలోనే వదిలేసి
జవాబు దొరకని ప్రశ్నల్ని శుభ్రంగా చెరిపేసి
ఖాళీ జీవితం మీద కొత్త ఆహ్వాన పత్రికొకటి
రచించి, రాబొయే ఆఖరి అతిధి కోసం
అలసిన మనసుతో ఎదురు చూస్తుంటారు

ముగింపుని గురించిన అదుర్దాతోనో,
సాహసానికి  ముందుండే  సహజమైన భయం వల్లనో,
చివరాఖరి ప్రయాణానికి చిరునవ్వుతో
వీడ్కోలు పలికి సాగనంపే వారెవరూ లేరనో,
కారణమేదయినా కాని ఒక తోడు కోసం
ఒంటరి స్వగతంలో తపన పడుతూ వుంటారు

నేనొక కొత్త ప్రేమకథకు మొట్టమొదటి శకునం కోసం
ఎర్రటి గులాబీ ఒకటి చేత పట్టుకుని ఎదురు చూస్తూ వుంటాను
వారి జీవితంపై నా కల్పనలో, నిజమైన ఒక కథలో
ఏ ముగింపైతే బాహ్య ప్రపంచానికి, వృద్ధులైన ఆత్మీయుల్ని
వారి అదృష్టానికి కష్టానికి వదిలి వెళ్ళిన వారికి,
ఆమోదయోగ్యమా అనే యోచనలో ఖాళీ పేజీలు తిరగేస్తుంటాను

యవ్వనంలో వున్న వారి మధ్యైతే ప్రేమ కల్పించొచ్చు
బాల్యంలో వున్నప్పుడైతే స్నేహం సృష్టించొచ్చు
ఈ నాయికా నాయకులను ఎంచుకోవటమెంత దుస్సాహసం?
మరి ఆసరా అత్యంత అవసరమయ్యేది వృద్ధాప్యంలోనే కదా.
వారి మధ్య కల్పించాల్సిందే అనుబంధం? ఏదైతే సముచితం?
సమాధానం మీ మీ అభిప్రాయాలకి, ఆదర్శాలకి పరిమితం

— మోహిని కంటిపూడి

For Latest Telugu Books - Visit now:

Kinige.com